# నా ఊరు

నేనెళ్ళిపోయానన్న బాధేమో
ఊరి మధ్య రావిచెట్టు
ఆకులు రాల్చేసింది
తన అవసరం లేదనేమో
రచ్చబండ బీటలేసింది
గుడి మెట్టు చెరువు గట్టు
నాకోసమే
ఎదురుచూస్తున్నాయి
జామచెట్టు కేసిన ఊయల
కిర్రుచప్పుళ్ళ ఊసే లేదు
ఇక రాననుకున్నారో ఏమో
అయినవాళ్ళు కొందరు
చెప్పకుండానే దాటిపోయారు
ఇపుడా ఊరు
నా చరిత్రకి
శిథిల సాక్ష్యం గా మాత్రమే మిగిలింది
తిరిగి వెళ్ళక పోయినా బావుండేది
జ్ఞాపకాల్లో అయినా
సజీవం గా ఉండేది నా ఊరు

**-- రాధిక**